MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
GHMC
hmda Growing Global
TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం1-04-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# కాట శ్రీనివాస్ గౌడ్ చేసిన ఆరోపణలు అన్ని ఫేక్ ఆరోపణలె

- అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు
- హరీష్ రావు గురించి మాట్లాడే ముందు నీ స్థాయి తెలుసుకో
- మూడు సార్లు గెలిచిన నాపై ఆరోపణలు అవివేకం
- ఐదు మున్సిపాలిటీల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పారు
- టిక్కెట్లు, పదవులు అమ్ముకునే చరిత్ర కాటాదే
- బిల్డర్లు, వ్యాపారుల వద్ద అక్రమ వసూళ్లు నిజం కాదా?
- మంత్రి పేరుతో డబ్బులు వసూలు చేసిన విషయం బయటపెట్టు
- మంత్రి ఒత్తిడితోనే మాపై తప్పుడు మైనింగ్ కేసులు
- ఒక గజం భూమి కబ్జా నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం
- భూకబ్జా ఆరోపణలు వట్టి మాటలే
- సొంత కుటుంబానికి న్యాయం చేయని నువ్వా మాట్లాడేది?
- ప్రజలకు సేవ చేసే తత్వం మాది
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫైర్



9లో

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 31:** తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు పై, మూడు సార్లు ప్రజల మద్దతు తో గెలిచిన నా మీద మాట్లాడే స్థాయి కాటా శ్రీనివాస్ గౌడ్ కు లేదని ఇప్పటికైనా బట్టేబాజ్ మాటలు బంద్ చేసి స్థాయి తెలుసుకొని మాట్లాడాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు పైన, తన పైన వ్యక్తిగతంగ చేసిన ఆరోపణలు ఖండిస్తూ మంగళవారం పటాన్ చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రెండుసార్లు పటాన్ చెరు నుండి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన చిత్తుగా ఓడిన కాట శ్రీనివాస్ గౌడ్ ఈ రోజు మాజీ మంత్రి హరీష్ రావు పై, మూడు సార్లు ప్రజల మద్దతుతో గెలిచిన నాపై ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీనీ ఓడించి ప్రజలు చెంపదెబ్బ కొట్టినట్టు గుణపాఠం చెప్పిన కాటా తీరులో మార్పు రాకపోవడం సిగ్గుచేటు అన్నారు.

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

- కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలోని ఇద్దరు కుమారులను చంపి ఆత్మహత్యకు పాల్పడిన తల్లి

**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :**కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. తన ఇద్దరు కుమారులు కౌశిక్, కార్తీక్‌లను చంపి, తల్లి స్రవంతి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త ప్రవీణ్ ఇటీవల రెండో పెళ్లి చేసుకోవడమే ఈ ఘోరానికి కారణమని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా చెందిన ప్రవీణ్ కుమార్, స్రవంతి గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం



చేసుకున్నారు. అనంతరం ఇద్దరు కుమారులు పుట్టిన తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో గత రెండు సంవత్సరాలు నుండి విడివిడిగా ఉంటున్నారు. ప్రవీణ్ విడాకులు ఇవ్వకుండానే మరో యువతని వివాహం చేసుకోవడంతో గొడవలు ఇంకా ముదిరాయి. దీంతో అప్పటినుంచి పెద్దల సమక్షంలో పంచాయతీలు జరిగాయి. వరంగల్ జిల్లాలో ఇతనిపై కేసులు కూడా పెట్టడం జరిగింది. అయితే ఇటీవల మళ్ళీ స్రవంతిని మంచిగా చూసుకుంటానని తల్లి ఇంటి నుంచి కైతలాపూర్ తీసుకొచ్చాడు. కాగా నాలుగు రోజుల క్రితం ఇదే విషయంపై భార్యాభర్తల మధ్య గొడవ జరగగా పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళింది. అనంతరం భర్త ప్రవీణ్ పెద్దమనుషుల సమక్షంలో మంచిగా చూసుకుంటానని నమ్మించి భర్త తిరిగి ఇంటికి తెచ్చాడు. ఉదయం 9 గంటలకు భర్త బయటకు వెళ్లగానే స్రవంతి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టింది.

## ప్రగతి మహిళా కళాశాల 2026 –బయోస్కోప్

- ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కళాశాల వీడి వెళుతున్నందుకు విచారాన్ని వ్యక్తం
- ఉపాధ్యాయులు ఇచ్చిన ఉత్సాహంతో జీవితంలో ముందుకెళ్తాం
- విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా కళాశాల ప్రగతి లక్ష్యంగా ముందుకెళ్తాం
- కళాశాల డైరెక్టర్, సెక్రటరీ రవీందర్రావు

9లో

# ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ ప్రతినిధులను ఎన్నుకున్నారు..

**అందుకు అనుగుణంగా వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలిలి**

**మున్సిపల్ సిబ్బంది పద్ధతులు మార్చుకొని నిబద్ధతతో పని చేయాలి**

**: ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**




వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి : వనపర్తి పురపాలికలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 55.31 కోట్ల సవరించిన వార్షిక అంచనా బడ్జెట్ ను ఆమోదించిన వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ 2026-27 ఆర్థిక సంవత్సరంలో వనపర్తి పురపాలికలో రూ. 55.31 కోట్ల ఆదాయం సమకూరనున్నట్లు సవరించిన అంచనా బడ్జెట్ ను వనపర్తి పురపాలిక కౌన్సిల్ మంగళవారం ఆమోదం తెలిపింది. ఇందులో మున్సిపాలిటీలో వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు ప్లాన్, నాన్ ప్లాన్ గ్రాంట్స్ నిధులు ఉన్నాయి. మంగళవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగిన 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 2025-26 సవరించిన బడ్జెట్, ఇప్పటి వరకు అయిన ఖర్చులు, 2026-27 ఆర్థిక సంవత్సరంలో అంచనా బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బడ్జెట్ వివరాలను సభముందు ఉంచారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన అంచనా బడ్జెట్ 53.85 కోట్లు ఉండగా 2026-27 కు 55.31 కోట్లు గా అంచనా వేశారు. ఇందులో 10 శాతం నిధులు మొక్కలు నాటడం, వాటి సంరక్షణకు గ్రీన్ బడ్జెట్ గా కేటాయించినట్లు చూపించారు. 1/3 వంతు బడ్జెట్ ను పురపాలక సంఘంలోని వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, మైనారిటీ, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలు, మురికి వాడల అభివృద్ధికి వాడనున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలలో 36.46 కోట్ల రూపాయలు ఆదాయంగా సమకూర్చుకోగా అందులో నుంచి 28.03 కోట్లు వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు తెలిపారు. 8.43 కోట్ల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఓపెనింగ్ బ్యాలెన్స్ గా చూపించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీ రాష్ట్రంలో చూస్తే చాలా వెనుకబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు ఎంతో నమ్మకంతో కౌన్సిల్ సభ్యులను గెలిపించారని, అందువల్ల ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలిసి కట్టుగా సమన్వయంతో పనిచేసి వనపర్తి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు. త్వరలోనే ప్రత్యేక మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ లోగా మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఎంతమంది ఉన్నారు, వారు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనే వివరాలు సభ ముందు ఉంచాలన్నారు. అమృత్ 2.0 పనుల ప్రస్తుత స్థితిగతులు ఏంటి, విద్యుత్ స్తంభాలు ఎన్ని ఉన్నాయి, వాటి ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది, ఎన్నింటికీ వీధి దీపాలు ఉన్నాయి, ఇంకా ఎన్ని కావాలి, సి.సి. కెమెరాల పరిస్థితి ఏంటి, ఎన్ని పార్కులు ఉన్నాయి, వాటిలో ఉన్న మౌలిక సదుపాయాలు ఏంటి, మిషన్ భగీరథ పరిస్థితి ఏంటి అనే వివరాల పూర్తి నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఎన్ని టెండర్లు పిలిచారు, ఎన్ని పనులు నడుస్తున్నాయి, మున్సిపాలిటీకి మంజూరు చేయించిన 18.7 కోట్ల నిధులతో చేపట్టిన పనులు ఏమిటి, పట్టణంలో శ్మశాన వాటికల పరిస్థితి ఏంటి ఇంకా అవసరమైన స్థలం, శ్మశాన వాటికలో బర్నింగ్ మిషన్ ఏర్పాటు, డంపింగ్ యార్డులో యంత్రాల ఏర్పాటు వంటి అంశాలపై నివేదిక సిద్ధం చేసుకొని ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యంగా వెనుకబడిన వార్డులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ నిధులు సమకూర్చుకుంటేనే అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. పురపాలికలో ప్రాపర్టీ ట్యాక్స్ వంద శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని, ప్రస్తుత సంవత్సరం ప్రాపర్టీ ట్యాక్స్ లక్ష్యం 5.50 కోట్లు ఉంటే ఇప్పటి వరకు వసూలు చేయాల్సిన బకాయిలే 7 కోట్లు ఉన్నాయని గుర్తు చేశారు. నిధులు సమకూర్చుకుంటే కేంద్ర నిధులు రావడం కష్టమని తెలిపారు. వనపర్తి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అన్నదాతకు శాపం!

**మొక్కుబడి సర్వేలు కాదు.. పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోండి: బీఆర్ఎస్వీ నేత అవారి చందు...!**



జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్): కాల వర్షం రైతుల ఆశలపై తీవ్రస్థాయిలో నీళ్లు చల్లిందని, ఆరుగాలం శ్రమించిన అన్నదాతలను నిండా ముంచిందని బీఆర్ఎస్వీ గొల్లపల్లి మండల అధ్యక్షుడు అవారి చందు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి పగబట్టి పంటలు నాశనమైతే, ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం దారుణమని ఆయన మండిపడ్డారు. మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై ఘాటుగా స్పందించారు. ప్రభుత్వం తక్షణమే నిద్రలేచి కదలిరావాలని, అధికారులను ఏసీ గదుల నుంచి వెంటనే క్షేత్రస్థాయి పరిశీలనకు పంపాలని డిమాండ్ చేశారు. రైతులు కంటికి రెప్పలా కాపాడుకున్న మొక్కజొన్న, వరి, పసుపు, నువ్వులు మామిడి తదితర పంటలు ఏ స్థాయిలో దెబ్బతిన్నాయో పారదర్శకంగా అంచనా వేసి, పక్కాగా సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు. మొక్కుబడి చర్యలు కాదు.. ఆర్థిక సాయం కావాలి!అధికారులు కేవలం మొక్కుబడిగా వివరాలు నమోదు చేసుకుని చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నష్టపోయిన ప్రతి రైతునూ ప్రభుత్వం గుర్తించి, బేషరతుగా వారికి తగిన ఆర్థిక సాయం (నష్టపరిహారం) అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల ఉసురు తగిలితే ఏ ప్రభుత్వమూ మనుగడ సాగించలేదని, తక్షణమే స్పందించి అన్నదాతలకు అండగా నిలవాలని అవారి చందు ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

# నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) : ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ను సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సి ఎం ఆర్ ఎఫ్) ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. నిజాంపేట్, రాజీవ్ గృహ కల్ప వాసులు విజయ ఏనుగుల రూ.19,000/- బాచుపల్లి వాసులు, వాసుదేవ రెడ్డి పోలీస్ రూ. 60,000/- , రాజేశ్వర్ రెడ్డి అడ్డు రూ. 60,000/- , పోచారం కీర్తి రూ. 44,500/- సూరారం వాసులు యలం వినోదా రూ. 60,000/-. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంచందర్, నర్సింహా గౌడ్, కొలన్ జీవం రెడ్డి, సీత రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బల్ రెడ్డి, లక్ష్మణ్, పోచారం ప్రభాకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీలా అభివృద్ధికి పట్టుకొమ్మలు

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) : సంక్షేమ సంఘాలు, అసోసియేషన్లు బస్తీ సమస్యల పరిష్కారంలో ముందుండాలని స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఆదివారం జరిగిన పర్వత నగర్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో పార్టీకి చెందిన రాజారావు వర్గం విజయం సాధించింది. ఈ అసోసియేషన్ సభ్యులు మంగళవారం బండి రమేష్ నీ కూకట్ పల్లి లోని నియోజకవర్గ పార్టీ కా ర్యా ల య ం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ వారిని అభినందించారు. పర్వత నగర్ లో నెలకొన్న సమస్యలను అసోసియేషన్ సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ అభివృద్ధికి సహకరించవలసిందిగా కోరారు. దీనిపై రమేష్ స్పందిస్తూ బస్తీ తోపాటు నియోజకవర్గం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజరావ్ యాదవ్, వాసు, నరేష్, భర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు స్వేచ్ఛ ప్రయాణం... తెలంగాణకు గర్వం

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**

**యాదాద్రి జిల్లా, మార్చి 31, క్రైమ్ మిర్రర్ :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా మహాలక్ష్మి పథకం- మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవాలు పురస్కరించుకొని మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చు రూ.10,012 కోట్లు దాటిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టాండ్ నందు విజయోత్సవ సమావేశమును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు , భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల వెంకటేష్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ మహ్మద్ అవైస్ చిస్తీ , టి. నాగిరెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు మాట్లాడుతూ "మహిళల స్వేచ్ఛా ప్రయాణం తెలంగాణకు గర్వం" అని తెలియ జేస్తూ ఉచిత బస్సు ప్రయాణము పదకమును వినియోగించుకున్న విధముగా ప్రభుత్వ ఆసుపత్రి,ప్రభుత్వ పాఠశాలలో అందించే ఉచిత సేవలను కూడా ఉపయోగించుకోవాలి అని మహిళలను ఉద్దేశించి కోరారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి పి నాగిరెడ్డి మాట్లాడుతూ... మహిళా సాధికారత లక్ష్యముగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి మండలము మహిళా సమాఖ్యకు ఒక బస్సు కొనుగోలు చేయుటకు సెర్ప్ నుండి అనుమతులు వచ్చాయన్నారు.అట్టి బస్సులను ఆర్టీసీ వారికి అద్దె ప్రతి పదికన



ఇవ్వగా నెలవారీ కిరాయి ప్రతి నెల రూ.69500/- లు మండల మహిళా సమాఖ్య ఖాతా లో జమ చేయబడుతాయని తెలిపారు. జిల్లా సమాఖ్య కార్యాలయము నిర్మాణము జిల్లా కలెక్టర్ కార్యాలయము ఆవరణలో పూర్తి కావచ్చిందన్నారు. మహిళలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో బ్యాంక్ ఋణాలు రూ.611 కోట్లు లక్ష్యము కాగా రూ.632కోట్లు లోన్ రూపేణా ఇప్పించగా 99 శాతము రుణాలు మహిళలు సకాలములో చెల్లిస్తున్నారని తెలిపారు.అలాగే ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణము వినియోగించుకునే విధానములో ప్రతి మహిళలు ప్రయాణము చేస్తే అయ్యే టికెట్ ఖర్చులను ఒక హుండీలో జమ చేసి సంవత్సరము చివరలో వాటిని లెక్కించుకొని ఇతర అవసరాల నిమిత్తము పొదుపు చేయవలసినదిగా సూచించినారు. ఈ సమావేశములో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ కొండల్ రావు , యాదగిరిగుట్ట ఆర్టీసీ డిఎం సి.ఎచ్ మురళీకృష్ణ , మున్సిపల్ కౌన్సిలర్ లు, రేణుక జిల్లా సమాఖ్య అద్యక్షురాలు , కార్యదర్శి పల్లవి, కోశాధికారి అలివేలు , అడిషనల్ డి.ఆర్.డి.ఓ. కోట జంగారెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకుల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** పెట్రోల్ బంకుల నిర్వాహకులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలు పాటించాలని ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. మంగళవారం మండలంలోని పెట్రోల్ బంకుల నిర్వాహకులకు పోలీస్ స్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినియోగదారులకు నిబంధనల మేరకు సేవలు అందించాలన్నారు. బంక్ పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కార్లు, ద్విచక్ర వాహనాలు తెచ్చే మైనర్లకు బంకుల్లో పెట్రోల్ ఫిల్లింగ్ చేయవద్దన్నారు. నిబంధనలు విస్మరించి ఫిల్లింగ్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బంకుల్లోకి తెచ్చే వాహనాల్లో మాత్రమే పెట్రోల్, డీజిల్ అమ్మాలని డ్రమ్ములు, క్యాన్లు, బాటిల్లు, ట్యాంకర్లలో పెట్రోల్ విక్రయాలు చేయవద్దని అన్నారు.మండలంలోని చాలా బంకుల ముందు లారీలు ఇతర వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ఇకపై ఎట్టి వాహనాలను బంక్‌ల్లో నిలపరాదని అలా చేసిన వాహనదారులపై బంక్ యాజమాన్యంపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బంకులో వినియోగదారుల సౌకర్యార్థం స్వచ్ఛమైన తాగునీరు, ఎయిర్, శుభ్రమైన టాయిలెట్స్ ఏర్పాటు చేసి వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండేలా యజమానులు చర్యలు తీసుకోవాలన్నారు.నిబంధనలు అతిక్రమించి వ్యవహరించే బంకు యజమానులపై వినియోగదారులిచ్చే ఫిర్యాదుల మేరకు ప్రభుత్వ నిబంధనల మేరకు కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏప్రిల్ 3న భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

**- కొండమడుగు నర్సింహ్మ**

**భువనగిరి, మార్చి 31(క్రైమ్ మిర్రర్):** ఏప్రిల్ 3వ తేదీన భువనగిరిలోని సుందరయ్య భవన్ లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను జిల్లా, మండల కమిటీ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా 2005 సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం ఎత్తివేసి వివి - జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చి కూలీల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తు కొత్త కొత్త జీఓలు తెచ్చి కూలీల సంఖ్య తగ్గిస్తూ చేసిన పనికి వారం వారం డబ్బులు ఇవ్వకుండా, చేసిన పనికి కూలీ ఎంత వస్తుందని తెలిపే పే స్లిప్ లు ఇవ్వక పోవడం, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు తగ్గిస్తూ చట్టంలో ఉన్న హక్కులను కూడా తొలగించారని విమర్శించారు. 3న నిర్వహించే ఈ వర్క్ షాప్ లో పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, నూతన చట్టాన్ని రద్దు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని ఏప్రిల్ 5 నుండి మే 20 వరకు గ్రామ గ్రామాన పర్యటనలు చేసి వ్యవసాయ కూలీలను, ఉపాధిహామీ కార్మికులను కదిలించి ఉద్యమాలు చేపట్టడానికి పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని నర్సింహ తెలిపారు.



# పరిగి పట్టణం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**

**పరిగి మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే టిఆర్ఆర్**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** పరిగి పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని,అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి పని చేయాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ పరిగి మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతులు రహదారులు డ్రైనేజ్ తాగునీరు వంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తామని వారు తెలిపారు. ప్రతి వార్డుకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కుడుముల. రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

**పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి**

**శ్రీ అయ్యప్ప ఫోటో స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** సమాజంలోని యువత చెడు దారిన పోకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప ఫోటో స్టూడియోను నాయకులతో కలిసి మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత వ్యాపారవేత్తలుగా ఎదగాలంటే స్వయం ఉపాధిని పెంచుకొని ముందుకు పోవాలని, స్వయం ఉపాధి మార్గంలో యువకులు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభించిన అయ్యప్ప ఫోటో స్టూడియో మంచి విజయాన్ని సాధించాలని, ఫోటో స్టూడియో నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి అయూబ్, తదితరులు పాల్గొన్నారు.



# వేములపల్లి: తస్మాస్ జాగ్రత్త..

# ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు హెచ్చరిక

**సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు**

**వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు హెచ్చరిక..**




**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు పాల్పడినా, రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినా ఉపేక్షించేది లేదని, వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో కొందరు సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులే కాకుండా, ఇతర వ్యక్తులను సైతం లక్ష్యంగా చేసుకుని, అసభ్యకరమైన పోస్టులు పెట్టినా, వారి గౌరవానికి భంగం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని, సమాజంలో విద్వేషాలు పెంపొందించేలా ప్రవర్తించవద్దని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా ఎస్సై విజ్ఞప్తి చేశారు. షార్ట్ అండ్ స్వీట్ వాట్సాప్/ఫ్లాష్ న్యూస్ కోసం, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే జైలుకేనన్నారు. రాజకీయ నాయకులు, జర్నలిస్టులపై సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే, కఠిన చర్యలు తప్పవని వేములపల్లి ఎస్సై డి. వెంకటేశ్వర్లు హెచ్చరించారు. వ్యక్తిగత దూషణలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య శిబిరానికి అశేష స్పందన

**ప్రారంభించిన సర్పంచ్,మండల అధికారులు**

**మండల వ్యాప్తంగా చికిత్స చేయించుకున్న 428 మంది**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మిషన్ 99 రోజుల ఆరోగ్య కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని వైద్యాధికారులు మరియు మండల అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..మండలములోని వివిధ గ్రామాల నుండి 428 మంది వైద్య శిబిరంలో పాల్గొని చికిత్స చేయించుకున్నట్లు వైద్యాధికారులు తెలిపారు..ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రతలు వహించాలని సూచించారు..డిప్యూటీ డీఎం హెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి ,ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,డాక్టర్ కే మాధురి,నర్మద,ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,సూపర్వైజర్స్ ,ఆరోగ్య కేంద్రం సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం

**ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత అరైవ్...అలైవ్ ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు ఆటో యూనియన్ మార్కెట్ యూనియన్లు విద్యార్థులు స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రముఖులు మీడియా ప్రజాప్రతినిధులు అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం కార్లలో సీటు బెల్టులు




పెట్టుకోకపోవడం వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం మద్యం సేవించి నడపడం సిగ్నల్ జంప్ స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్ ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తాం ..

# సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా పెద్ద ఎత్తున పాల్గొన్న వెలుగుమట్ల నిర్వాసితులు**

**సీపీఐ(ఎం) బృందంతో అదనపు కలెక్టర్ చర్చలు అర్హులందరికీ స్థలాలిస్తామని హామీ**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** వెలుగుమట్ల ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సహా వందలాది కుటుంబాలు పాల్గొన్నారు. ధర్నా చౌక్‌లో జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల నుండి పేదలను వారి నివాస ప్రాంతాల నుండి తొలగించి, ఇప్పటికీ సరైన పునరావాసం కల్పించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో పాల్గొన్న నిర్వాసితులు తమ సమస్యలను వెల్లడిస్తూ తాత్కాలిక షెడ్లలో అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నామని పిల్లల చదువులు దెబ్బతింటున్నాయని, జీవనోపాధి కోల్పోయామని తెలిపారు. వెంటనే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ ప్రధాన గేటు వరకు భారీ ప్రదర్శనగా వెళ్లి గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. తరువాత సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గంటపాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 729 కుటుంబాలు ఇండ్లు కోల్పోయినట్లు గుర్తించామని తెలిపారు. అందులో 300 మందికి ఇప్పటికే ఇళ్ల స్థలాలు కేటాయించామని, మరికొందరికి వారి స్వగ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే కేటాయింపుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని, అనర్హులు కూడా లబ్ధి పొందిన అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిపై పునఃపరిశీలన (రీ-ఎంక్వయిరీ) నిర్వహిస్తున్నామని చెప్పారు. 729 కుటుంబాల జాబితాను సీపీఐ(ఎం) పార్టీకి అందజేస్తామని, అందులో అర్హులు తప్పిపోయి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒక నెలలో పూర్తిస్థాయిలో విచారణ పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ హామీతో కలెక్టరేట్ గేటు వద్ద కొనసాగుతున్న ఆందోళనను నిర్వాసితులు తాత్కాలికంగా విరమించారు. సమస్య పరిష్కారం కాకపోతే మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ షేక్ మీరా సాహెబ్ ఎస్. నవీన్ రెడ్డి మండల కార్యదర్శులు షేక్ నాగులు మీరా బోడపట్ల సుదర్శన్ డివిజన్ నాయకులు బేగం భాగం అజిత ఏవి రెడ్డి కూచిపూడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ తో ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ కళాశాల ఒప్పందం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఎల్.ఎస్.ఎస్.డి.సి) హైదరాబాద్ కేంద్ర సంస్థతో ఎస్.ఆర్ &బి.జి.ఎన్.ఆర్ కళాశాల తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొదటగా ఖమ్మం కళాశాల తో అవగాహన కి రావడం శుభపరిణామం గా పేర్కొన్నారు.ముఖ్యంగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కెమిస్ట్రీ మైక్రో బయాలజీ బయోటెక్నాలజీ విద్యార్థులు కు మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు శశిధర్ సంపత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి డా.బి.వీరన్న మైక్రో బయాలజీ విభాగాధిపతి డా.అనితకుమారి బాటనీ విభాగాధిపతి డా.గరటయ్యగుప్త అధ్యాపకులు డా.ఓంకార్ డా.మౌలానాకరీంటీఎస్కేసి మెంటార్ యాలాద్రి పాల్గొన్నారు

# కొండెక్కిన చికెన్ ధరలు

**తక్కువ మార్జిన్ తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు**

**చికెన్ షాపుల యజమానులు బంద్ కు పిలుపు**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు పనిచేసే వర్కర్లకు జీతాలు కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు ది.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం మయూరి శ్రీను భవాని రాము మధుపాల్ రెడ్డి మురళి యాసిన్ వాసు ఉదయ్ నరేష్ శేషగిరిరావు హన్మంతరావు శేఖర్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు .



# చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ పవార్.

**ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి**

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాక్ అప్, ఎస్.హెచ్.ఓ గది తదితర విభాగాలను, జిల్లా ఎస్పీ పవార్ పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ, ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని ఎస్పీ తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా, బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూకోల్ట్, పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై, ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్ఐ రామూర్తి, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# సోషల్ మీడియాలో 'అతి' చేస్తే కటకటాలే..

**వ్యక్తిగత దూషణలు, విద్వేష పూరిత పోస్టులపై నిఘా..**

**అడవిదేవులపల్లి ఎస్ఐ వి. శేఖర్ హెచ్చరిక.**

అడవిదేవులపల్లి ప్రతినిధి, క్రైమ్ మిర్రర్: సోషల్ మీడియా వేదికగా విచ్చలవిడితనానికి పాల్పడితే, ఊరుకునే ప్రసక్తే లేదని అడవిదేవులపల్లి ఎస్ఐ వి.శేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాజకీయ నాయకులను, జర్నలిస్టులను, ఇతర సామాన్యులను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పోస్టులు పెట్టినా, వారి గౌరవానికి భంగం కలిగించినా, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నెట్టింట జరిగే ప్రతి కదలికపై పోలీసుల నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వాడుకోవాలని, తప్పుడు ప్రచారాలతో సమాజంలో విద్వేషాలు నింపవద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, రెచ్చగొట్టే పోస్టులకు




దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్ఐ వి. శేఖర్ సూచించారు.

# చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ జడ్పిహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉన్నటువంటి పోలీస్ మరియు చట్టాల గురించి నూతనకల్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు మంగళవారం అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సమస్యల మీద పోలీస్ స్టేషన్ కు వచ్చినప్పుడు పిటిషన్ ఎలా ఇవ్వాలి, ఎఫ్ ఐ ఆర్ ఎలా చేస్తారు, ఎంక్వయిరీ ఎలా చేస్తారు, కోర్టు కు సరెండర్ ఏ విధంగా చేస్తారు, మొదలగు విషయాలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాకుండా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ మాదకద్రవ్యాల వినియోగం వలన అనర్థాలు, ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, ఆన్లైన్ గేమింగ్ లపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు చక్కగా వివరణ ఇచ్చి మంచిగా అవగాహన కల్పించారు. అమ్మాయిలకు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల గురించి ఎలా బయటపడాలి అని మంచి ఉదాహరణల తోని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎండి సమ్మద్ , పద్మం మల్లయ్య, ఉపాధ్యాయులు పులుసు శ్రీనివాస్, యాస రాంకుమార్ రెడ్డి, నాగిరెడ్డి ఉమేష్ రెడ్డి, ముంతాజ్ భాను, మాధవ రాణి,ఝాన్సీ, మహిళా కానిస్టేబుల్ త్రివేణి, కార్తీక, సిబ్బంది బానోతు మల్సూరు మొదలగు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బోగారం మైసమ్మ అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ నాయకులు వాకిటి అనంతరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 5,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం తండ్రి మల్లయ్య మరణించగా వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామరాంరెడ్డి,అరూర్ సర్పంచ్ సుక్క ముత్యాలు, పులిపలుపుల రాములు,అరూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,ఎస్.కె రసూల్,ఆవుల స్వామి, వేముల అనిల్,బోగారం ధర్మయ్య, పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలం పరిధిలో నీ జూపెడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచారం శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంగళవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి మరియు గ్రామ సర్పంచి వనవాసం నరేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి రజిత శ్రీనివాస్ సంగబత్తుల సుమన్ రెడ్డి రమేష్ రామదాసు వార్డ్ మెంబర్స్ తిప్పారెడ్డి కృష్ణారెడ్డి లంజా పల్లి శ్రీకాంత్ నందిపాటి ఉమా వెంకన్న మట్ట సైదమ్మ ఉప్పలయ్య శ్రీనివాసరెడ్డి గ్రామ పెద్దలు ఇందుర్తి మల్లారెడ్డి తిప్పారెడ్డి మల్లారెడ్డి వీరబాబు మహేష్ లింగరాజు నరేష్ చింటూ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల ఘన సన్మానం

**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 5 మంది విద్యార్థులకు గురుకులంలో సీటు సాధించారు. గురుకుల సేటు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం ఉపాధ్యాయులకు అభినందన వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడ సాయిలు, ఉపాధ్యాయులు నాగరాజును ఘనంగా సన్మానించి బొకేలను అందించారు. విద్యార్థులతో కేక్ కట్ చేయించి మిఠాయి పంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# వార్డుల అభివృద్దే మా లక్ష్యం: మున్సిపల్ చైర్ పర్సన్

**-12,19 వార్డులలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభోత్సవం...**

**చౌటుప్పల్, మార్చి 31, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే వార్డుల అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం 12,19వ వార్డులలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్లను చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొని వారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 12,19వ వార్డు ప్రజల విద్యుత్ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ యంత్రాంగం కీలక అడుగు వేసిందన్నారు . విద్యుత్ సమస్యతో ముఖ్యంగా గృహిణులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ,ఈ విషయాన్ని కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా, చైర్మన్ విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా యుద్ధప్రతిపాదికన నూతన ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేయించి ఏర్పాటు చేశారు. కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. 19వ వార్డులో విద్యుత్ సమస్య లేకుండా చేయడమే కాకుండా, రాబోయే రోజుల్లో అన్ని



రకాల మౌలిక వసతులను కల్పిస్తాం“ అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,12వ వార్డు కౌన్సిలర్ పాక చిరంజీవి, మోగుదాల రమేష్ గౌడ్, ఎస్ కే జానీ బాబు, దేప రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ బాబు శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్,వర్కాల రాము గౌడ్, ఇప్ప వెంకటేష్, మలిగే మల్లేష్, రవితేజ, తదితర నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ

**-లక్ష్మి తనూజ కు పదవి విరమణ సన్మాన మహోత్సవం**

**-మండల విద్యాధికారి ఈ గురువారావు**

**చౌటుప్పల్,మార్చి 31,క్రైమ్ మిర్రర్ :** వేల మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన లక్ష్మీ తనూజ ఆదర్శ ప్రధానోపాధ్యాయురాలని చౌటుప్పల్ మండలం విద్యాధికారి గురువారావు అన్నారు. చౌటుప్పల మండలం దండు మల్కాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తనూజ ఉద్యోగ విరమణ సందర్భంగా మంగళవారం నిర్వహించిన సన్మాన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఉపాధ్యాయురాలిగా 43 ఏళ్ల పాటు సేవలందించి, వేల మంది విద్యార్థులను తీర్చిదిద్ది, తెలుగు భాష సంరక్షణ కోసం కృషిచేసిన లక్ష్మీ తనూజ ఆదర్శప్రాయురాలని కొనియాడారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షతన ఉపాధ్యాయుల బృందం సన్మాన పత్రం సమర్పించి ఘనంగా సన్మానించారు. మండలంలోని అన్ని జెడ్పి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు, లక్ష్మీ తనూజ బంధుమిత్రులు పాల్గొని ఆమెను సన్మానించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



# గ్రామపంచాయతీ కార్మికులపై ప్రజాప్రతినిధుల వేధింపులు అరికట్టాలి : సిఐటియు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామాలలో నూతన సర్పంచులు వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ కార్మికులను అనేక వీధింపులకు గురి చేస్తున్నారని, వ్యక్తిగతంగా కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ సెంటర్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ నరసింహ అన్నారు.కార్మికులపై ప్రజాప్రతినిధులు వేధింపులను అరికట్టాలని స్థానిక ఎంపీడీవో ఆఫీస్ నందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో నూతనంగా ఎన్నుకోబడినటువంటి ప్రజా ప్రతినిధులు గ్రామపంచాయతీ కార్మికులపై అనేక వేధింపులకు గురి చేస్తున్నారని వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు చెపడుతున్నారని,కొన్ని గ్రామాలలో వేతనాలు చెల్లించే విషయంలో వ్యక్తిగతంగా కొందరు కార్మికులకు వేతనాలు ఇచ్చి కొందరికి వేతనాలు ఆపడం కూడా జరుగుతుంది అని విమర్శించారు.



భవిష్యత్తులో దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ నాయకులు పెడవెల్లి ఎల్లయ్య,రాజు రాములు,పావురాల శీను,యాదయ్య, సలగంజి లక్ష్మమ్మ వెంకటేశం రాములమ్మ రాములు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దిన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** భారతీయ జనతా పార్టీ పండి త్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సారథ్యంలో ప్రశిక్షణ మండల కన్వీనర్ లోడే లింగస్వామి ఆధ్వర్యంలో స్థానిక శివ సాయి ఫంక్షన్ హాల్ లో 24 గంటల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోచంపల్లి,వలిగొండ మండలంలోని ప్రతి గ్రామం నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా ఏడు కాలాంశాలుగా పార్టీ సిద్ధాంతాల పైన కార్యకర్తలకు ఒక్కొక్క శిక్షకుడు కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.మండలంలో భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకితీసుకెళ్లాలని, భారత ప్రభుత్వం చేసే సంక్షేమ ఫలాలను అట్టడుగు వర్గాల వాళ్లకు అందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని వచ్చినటువంటి వక్తలు కార్యకర్తలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ప్రశిక్షణ కమిటీ కో కన్వీనర్ డాక్టర్ కళ్యాణ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరవడం జరిగింది. వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాల పైన భారతీయ జనతా పార్టీలోఎదిగినటువంటి కార్యకర్త ఏ స్థాయికి అయిన ఎదిగే అవకాశం ఉందని, కాబట్టి కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్



జిల్లా ప్రశిక్షణ కమిటీ కన్వీనర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి జిల్లా ప్రశిక్షణ కమిటీ కో కన్వీనర్లు మల్లారెడ్డి,వైజయంతి,ఆనంద్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్,మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటిధనంజయ ,బందారపు లింగస్వామి,జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ,తానేష,నరసింహ,రాములు,శ్రీనివాస్, ఆనంద్,చిక్క కృష్ణ రాజేందర్ యాదవ్ రంగారెడ్డి,పోచంపల్లి రూరల్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు వలిగొండ మండల ప్రశిక్షణ కో కన్వీనర్లు,రంజిత్ రెడ్డి మందుల లక్ష్మి మండల ఉపాధ్యక్షులు నాగరాజు,అమరేందర్ మండల ప్రధాన కార్యదర్శులు దయాకర్,నరేందర్ రెడ్డి మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు భీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణహానిని అరికట్టవచ్చని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ,లి . మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన నిబంధనలు, భద్రత చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై లేబర్ క్యాంపుల్లో తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రమాద బీమా, ఆరోగ్య పరీక్షా శిబిరాలు నిర్వహించి వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై పలు కీలక సూచనలు చేశారు. కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆరోగ్య మరియు భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. కార్మికుల జీతాలు సమయానికి చెల్లించడం, కనీస వేతనాలు అమలు చేయడం, ఇన్సూరెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాదాల సమయంలో వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేసి,



ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పరిశ్రమలు, లేబర్ క్యాంపుల్లో సీసీ కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు సేఫ్టీ ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అదనంగా, లేబర్ క్యాంపుల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రతి కార్మికుడి పూర్తి వివరాలను నమోదు చేసి భద్రపరచడం అవసరమని పేర్కొన్నారు. కార్మికులు పనికి వెళ్లే సమయంలో వారి పిల్లల కోసం స్టడీ సౌకర్యాలు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు బాధ్యతాయుతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఈ పీ ఎఫ్ & ఎంపీ చట్టం అమలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ చట్టం నిర్దిష్ట సంఖ్యకు పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలకు వర్తిస్తుందని, ఒకసారి అమల్లోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య తగ్గినా కూడా కొనసాగుతుందని వివరించారు. నిర్దిష్ట వేతన పరిమితి వరకు ఉన్న ఉద్యోగులకు పీఎఫ్ సభ్యత్వం తప్పనిసరి అని, ఉద్యోగి అంటే సంస్థలో వేతనం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చట్టం కింద ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కల్పించబడుతుందని చెప్పారు. అలాగే ప్రత్యేక పథకాల ద్వారా గతంలో నమోదు కాని ఉద్యోగులను స్వచ్ఛందంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రోత్సాహకాలు అందించే పథకాలు కూడా అమల్లో ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగులకు ఆర్థిక సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. సంస్థలు ఉద్యోగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సమయానికి చెల్లింపులు చేయడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు.



సీఎం సహాయ నిధి కింద మంజూరైన 40,000 రూపాయల చెక్కును ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారు శారదకి అందజేసిన మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రా రెడ్డి. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు సునీత బాల్ రాజ్ పాల్గొన్నారు (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువును సుందరీ కరణ చేయాలి..

**హైదర్ నగర్ ఎంసిపిఐ (యూ) పార్టీ కన్వీనర్ ఇక్రాన్ షేక్ అధ్వర్యంలో ఉప కమిషనర్ కు వినతిపత్రం..**

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ఆల్విన్ కాలనీ సర్కిల్ హైదర్ నగర్ లో గల అలీ తలాబ్ చెరువును సుందరీకరణ చేయాలనీ ఆల్విన్ కాలనీసర్కిల్ ఉప కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2022లో శిలాఫలకం వేసి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు మురుగునీరు చెరువులో కలవడం వలన చెరువు నిండా గుర్రపు డెక్క నిండిపోయింది. ఓ పక్క దుర్వాసనలను వెదజల్లుతుంది మరోపక్క దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు అనారోగ్య సమస్యలకు పాలవుతున్నారని,.పక్కనే ఉన్న గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రజలు డెంగ్యూ లాంటి ప్రాణాంతక జ్వరాలతో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ కి వివరించడం జరిగింది. హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క వెంటనే తొలగించి ప్రజలను ఆరోగ్యాలు అవకుండా కాపాడాలని, చెరువు సుందరికరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లెమురళి, హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్, స్థానిక వాసులు అఫ్రోజ్, జహంగీర్ ముస్తఫా హాజరయ్యారు.




# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ.. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ, ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యే ల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన



పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ,వార్డు సభలలో ప్రజలకు వివరించా లని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. పట్టణాలలో జరిగే సభలకు స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, అధికారులు, పాల్గొన్నారు.



# అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం .

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ )**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్ సౌకర్యంగా కలపిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం రడశీ సురేష్ లింగన బోయిన సతీష్ బత్తిన మధుగౌడ్ రవిచంద్ర చౌహాన్ ఎస్ డి బురాన్ ఆసిఫ్ దరిపల్లి వీరబాబు భుక్య శ్రీనివాస్ నాయక్ అజ్మీరా వీరన్న నాయక్ ఎస్.కే.సలీం గాజుల రవి మెట్టు వెంకటేశ్వర్లు దాసరి శ్రీనివాస్ దొడ్డా శ్రీనివాస్ రెడ్డి రవీంద్ర నాయక్ కొట్టే ఉపేందర్ గాలి రాము గౌడ్ యాకుబ్ బచల పద్మాచారి యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేకి వినతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** జిహెచ్ఎంసి పరిధిలోని 59వ డివిజన్ న్యూ గాయత్రి నగర్ కాలనీ వాసులు డ్రైనేజ్ పైప్ లైన్ పనులు మరియు రోడ్డు పనుల ఏర్పాటుకై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోల్ల సబిత ఇంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, నాయకులు సిరూర్ బాలరాజ్ పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**-వైద్యానికి 2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేత...**

**చౌటుప్పల్, మార్చి 31, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం,చిన్నకొండూర్ గ్రామానికి చెందిన బొంగు అంజన్ కుమార్ తండ్రి నర్సింహకి గత కొన్ని రోజులుగా అనారోగ్యం కారణంగా బాధ పడుతున్నాడు.ఇట్టి విషయం స్థానిక చిన్నకొండూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించి ఇంకా మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి పంపించి వైద్యులతో మాట్లాడగా ఆపరేషన్ అవసరం పడుతుంది అని చెప్పారు.వెంటనే ఆపరేషన్‌కు అవసరమైన రెండు లక్షల యాభైవెల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఆపరేషన్ చేయించారు. వైద్య సహాయానికి చేయూతనందించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు గ్రామస్తులు సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న చిన్న కొండూరు గ్రామ మాజీ సర్పంచ్



బక్క స్వప్న శ్రీనాథ్,సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య, ఉప సర్పంచ్ గడ్డం సత్తయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులకు కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# కాట శ్రీనివాస్ గౌడ్ చేసిన ఆరోపణలు అన్ని ఫేక్ ఆరోపణలె

ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలకు బీ ఫామ్ లు అమ్ముకోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ప్రతి గ్రామానికి, మండలానికి, మున్సిపాలిటీలకు, డివిజన్లకు ఏజెంట్లను పెట్టుకొని బిల్డర్లు, పారిశ్రామికవేత్తల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడడం నిజం కదా అని ప్రశ్నించారు. పటాన్ చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని 40 లక్షలకు అమ్ముకున్నా విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్న విషయాన్ని గమనించాలన్నారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు పెళ్లికి బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. జిల్లా మంత్రి దామోదర ఒత్తిడితోనే అధికారులను పావులుగా వాడుకొని తన సోదరుడిని అక్రమ మైనింగ్ కేసులో ఇరికించారని ఆరోపించారు.

**కోర్ట్ ఆదేశించిన రీ సర్వే చేయట్లేదు**

2010లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పటాన్ చెరు రెవెన్యూ పరిధిలోని లక్దారంలో సర్వేనెంబర్ 738 లో 15 ఎకరాల భూమిని క్రషర్ కోసం కేటాయించారన్నారు. అప్పటికే ఆ భూముల్లో ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ జాతీయ రహదారికి సంబంధించి కంకరణ మైనింగ్ నిర్వహించారని అదే స్థలాన్ని తమ సంతోష్ శాండ్ కంపెనీకి మైనింగ్ కి కేటాయించగా మేము అక్కడ క్రషర్ వ్యాపారం నిర్వహించామన్నారు. అయితే అప్పటికే ప్రోగ్రెస్ కంపెనీ మైనింగ్ నిర్వహించిన వాటా తేల్చకుండానే తమ పై మంత్రి దామోదర రాజ నర్సింహ కక్ష కట్టి రాత్రికి రాత్రే 11 తప్పుడు కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 38 కోట్ల అక్రమ మైనింగ్ జరిగిందని ఆరోపిస్తూ పదిరెట్లు పెనాల్టీ వేసి రూ. 380 కోట్ల రాయల్టీ చెల్లించాలని అధికారులు ఆదేశించారని తెలిపారు. అయితే చివరకు 58 కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ వ్యవహారంలో తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా రీ సర్వే నిర్వహించి ప్రోగ్రెసివ్ కన్స్ట్రక్షన్ కంపెనీ చేసిన మైనింగ్ లెక్క తేల్చాలని కోర్టు ఆదేశించిన అధికారుల పై ఒత్తిడి తెచ్చి సర్వే నిర్వహించకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

**భూకబ్జా ఆరోపణలు వట్టివే**

పోచారం సర్వేనెంబర్ 62లో తమ కుటుంబ సభ్యులు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని భూమిని కబ్జా చేసి విక్రయించారన్న ఆరోపణలు అవాస్తవమన్నారు. 1974 లో స్వాతంత్ర సమరయోధుల కోటా కింద సర్వే నంబర్ 62 లో వెంకటేశ్వర్‌రావు అనే వ్యక్తికి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించిందన్నారు. ఆ తర్వాత 1997 లో ఆ భూమిని ప్రేమ్




లాల్ అనే వ్యక్తికి అమ్మగా ఆ తర్వాత ఆ భూములను మరికొందరు కొని ప్లాట్లు చేసి ఇండ్లు నిర్మించి విక్రయించారని తెలిపారు. ఈ విషయంలో కాట నిజ నిజాలు నిర్ధారించకుండా ఆరోపణలు చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. పార్టీలోని ఆనంద్ నగర్ లేఔట్ లో ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూముల్లో తమ ప్రమేయం లేకున్న తమపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అన్నారంలో 117 మంది రైతుల దగ్గర నుంచి రూ. 12 లక్షల రూపాయలు వసూలు చేశారన్న ఆరోపణలను ఖండించారు. ఆ భూములు 81 మందికి సర్టిఫికెట్లు అందించామన్నారు. 2001 నుంచి రాజకీయాల్లో ఉన్న తాను తన సొంత భూములను నమ్ముకుని ప్రజాసేవ చేస్తున్నానని వెల్లడించారు. ఒక గజం స్థలం నేను కబ్జా చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమని స్పష్టం చేశారు.

**కుటుంబానికి న్యాయం చేయని నువ్వా మాట్లాడేది**

సొంత కుటుంబ సభ్యులను మోసం చేసిన కాటా శ్రీనివాస్ గౌడ్ మా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. సొంత తల్లికి తిండి పెట్టకుండా, తోడబుట్టిన తోబుట్టువులను, అన్నా వదినలను మోసం చేస్తే పోలీస్ స్టేషన్ కు వెళ్లి పంచాయతీ పెట్టుకునే ఈ దుర్మార్గుడు ప్రజలకు సేవ చేస్తానని డైలాగులు కొట్టడం హాస్యాస్పదమన్నారు. సొంత కుటుంబ సభ్యులకు న్యాయం చేయని నువ్వు పటాన్ చెరు ప్రజలకు ఏం ఒరగబెడుతావని ప్రశ్నించారు. అవాస్తవాలు ప్రచారం చేయడం మానుకొని ప్రభుత్వం దగ్గర నిధులు తెచ్చి పటాన్ చెరు ప్రజల అభివృద్ధి కోసం పాటుపడాలని హితవు పలికారు. మరొకసారి అవాకులు చేవాకులు మాట్లాడుతూ అవాస్తవాలను ప్రచారం చేస్తే గట్టి బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సపన దేవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ శ్రేణులు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువు

**మహిళ ప్రయాణికులకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా**

**కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన**

**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందనలు అన్నారు. మంగళవారం టీజీఎస్ఆర్టీసీ కూకట్ పల్లి డిపో జరిగిన సమావేశానికి కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకాన్ని మహిళా సాధికారతకు ఉత్తమ మార్గంగా అభినందించారు. రెగ్యులర్ గా వివిధ మార్గాలలో ప్రయాణిస్తున్న ఐదుగురు మహిళా ప్రయాణికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డిపో మేనేజర్ డి. హరి మాట్లడుతు మహా లక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువులాంటిదని, ప్రభుత్వానికి కూడ మంచి పేరు తెంచి పెట్టిందని అన్నారు..ఈ పథకం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాడుతుంధని తెలియజేసినారు. ప్రజాపాలన ప్రజా పరిరక్షణ పథకంలో భాగంగా ఏఐఎన్యు వైద్య బృందంచె టీజీఎస్ఆర్టీసీ ,కేపీ డిపో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిచారు. వైద్య బృందం ఆరోగ్య చిట్కాలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ఇంజనీర్ బాలరాజు, కుకట్‌పల్లి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రగతి మహిళా కళాశాల 2026 -బయోస్కోప్

**కూకట్ పల్లి, మార్చి 31 (క్రైమ్ మిర్రర్) :** ప్రగతి డిగ్రీ మహిళా కళాశాల వివేకానంద నగర్ విద్యార్థులు 'బయోస్కోప్ మంగళవారం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు గాజులరామారం లోని సత్య గౌరీ కన్వెన్షన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నో కార్యక్రమాలు ప్రదర్శించి సందడి చేశారు. ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కళాశాల విడి వెళు తున్నందుకు విచారాన్ని వ్యక్తం చేసినప్పటికీ మూడు సంవత్సరాల కాలంలో కళాశాల నుండి, అధ్యాపకుల నుండి ఎంతో నేర్చుకున్నామని, ఆ ఉత్సాహంతో జీవితంలో ముందడుగులు వేస్తామని చెప్పారు. ఈ వేడుకలకు కళాశాల ప్రెసిడెంట్ రంగా రావు, సెక్రటరీ డైరక్టర్ రవీంద్రరావు, కళాశాల ప్రిన్సిపల్ అమారాధ శాస్త్రి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు పాల్గొని తమ అమూల్య అభిప్రాయాలను తెలిపారు. అనంతరం ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శ్రీధరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబరీ, డైర్బర్స్, ఆత్మీయ అతిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ + సెక్రటరీ రవీంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థియలకు అవసరమైన అన్ని వసతులు లాబ్స్, డిజిటర్ బోర్డులు, ప్రవేశపెడ్తూ విద్యార్థుల అభివృద్ధే ధ్యేయంగా, కళాశాల ప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపల్ అనూరాధా శాస్త్రి మహిళలు ఇండింపెండెంట్ గా ఉండవల్సిన కాలం ఇవీ అనీ, చదువును నిర్లక్ష్యం చేయవద్దని చెప్తూ 2025-26 వార్షిక నివేదికను తెలియ జేశారు. యాజమాన్య సహకారంతో కళాశాల అధ్యాపకుల టీమ్ తో మరింత ముందుకు తీసుకు వెళతామని చెప్పారు. ఇవెంట్ లో విద్యార్థి మలు అర్హత సాధించారని విద్యార్థినులు పాల్గొన్ని సంతాపాన్ని వ్యక్తం చేశారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ లోని ప్రతి గ్రూప్ నుండి "బెస్ట్ స్టూడెంట్ ' అవార్డు కూడా ఈసందర్భంగా విద్యార్థినులకు అందజేశారు! ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, థీమ్ ఓరి యంటడ్ కార్యక్రమాలు, రీమిన్స్, డాలు, 'మిపతి' ఆఊరు మరిపేజినీ' రావు ఆకట్టు కున్నాయి. ఈ వేడుకకు శ్రీనివాస, వాణి ప్రత్యేక ఆహ్వానితులుగా నిచ్చేసి కార్యక్రమాలను ఆద్యంతం తిలకించారు.

## పాలకులు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించడం సరికాదు

**హైదరాబాద్( క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పలు చట్టాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయకపోవడం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త చట్టాలు చేయడం, అందులో ముఖ్యంగా తల్లిదండ్రుల రక్షణ, న్యాయవాదుల రక్షణ వంటి చట్టాలు చేయడం అభినంద నీయమని, అయితే చాలా కాలంగా తాము అడుగుతున్న జర్నలిస్టుల రక్షణ చట్టం చేయకుండా విస్మరించడం, జర్నలిస్టుల పట్ల తీవ్ర వివక్ష చూపడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో జర్నలిస్టుల రక్షణ చట్టం కోసం తమ అనుబంధ యూనియన్ అయిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) చాలా కాలంగా పోరాడుతుందని, అదే విధంగా రాష్ట్రస్థాయిలో ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని, ఇప్పటికే చత్తీస్ ఘడ్ లో జర్నలిస్టుల రక్షణకు చట్టం చేశారని, అదేవిధంగా మహారాష్ట్రలో ఇలాంటి చట్టం వచ్చిందని, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిశాతో సహా అనేక ఇతర రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ఇలాంటి చట్టాలు తీసుకురావడాని అధ్యయన కమిటీలు వేశారని, తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు రక్షణ కరువైందని, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు పెరిగిపోతున్నాయని, తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలకంటే ఎక్కువ పోరాడిన జర్నలిస్టులను గత ప్రభుత్వం తీవ్ర వివక్షతో విస్మరించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం అవలంభించి వైఖరినే అవలంబిస్తున్నదని, మొన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూపాయి కేటాయింపులు లేవు.